నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం
25 అక్టోబరు 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల



## రైల్వే పనులను పూర్తి చేసి ప్రయాణి కులకు అందుబాటులో తీసుకురావాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ లో భాగంగా రేపల్లె రైల్వే స్టేషన్‌ను ఆధునికరిస్తూ ప్రారంభించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు కోరారు గురువారం స్థానిక రైల్వే స్టేషన్ మాస్టర్ కు సమ స్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం యడ్లప ల్లి మాట్లాడుతూ రైల్వే పనులను పూర్తి చేసి ప్రయాణి కులకు త్వరగా అందుబాటులో తీసుకురావాల ని అంతే కాకుండా రేపల్లె రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ పెరగడంతో దూర ప్రాంతాలు కూడా రైళ్లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆదర్శ వేదిక నాయకులు కూనపరెడ్డి వెంకటేశ్వర రావు,ఆనంద రావు,మోహనరావు, సాయి కృష్ణమాచా ర్యులు, జవహర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పెయింటర్ మృతి



రేపల్లే, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో పెయింటర్ మృతి చెందిన సంఘటన గురువారం పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం రేపల్లె పట్టణంలోని రామకోటి పేట లో నివాసం ఉంటున్న గుర్రం శ్రీనివాసరావు (45) గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో పెద్ద కూరగాయలు మార్కెట్ వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా వెళుతున్న ఏ.పి.07 టి.టి.7767 నెంబర్ గల లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ మల్లికార్జున రావు తెలిపారు. మృతుడి స్వగ్రామం పల్లి కోన గ్రామం కాగా కొంతకాలంగా రేపల్లెలోని అద్దెకు ఉంటూ పెయింటింగ్ వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పోస్టుమార్టం నిమిత్తం తరలించి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకుని ఎస్.ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిప్యూటీ తహశీల్దార్ నాయబ్ రసూల్‌కి సన్మానించిన వీఆర్ఏలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలానికి డిప్యూటీ తాసిల్దార్‌గా నియమితులైన షేక్ నాయబ్ రసూల్‌ని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు ఆంజనే యులు అధ్యక్షతన డిటిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు, తాలూకా సెక్రటరీ శంకు అల్లూరయ్య, రామయ్య, హిమాంబి, భూలక్ష్మి, హనుమంతు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చిన్నారులను ఆశీర్వదించిన కృష్ణ కిషోర్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని కుసుమ హరనాథ కల్యాణ మండపంలో పట్టణానికి చెందిన నటుకుల శివకుమార్ కుమార్తె చి.లక్ష్మి బోధ్య, కుమారుడు చి.లక్ష్మి హరణ్‌ల ఓణీల, పంచెకట్టు కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు ముప్పలనేని శేషగిరిరావు 91వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణం జిబిసి రోడ్ లోని సుమంత్ బయో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ స్మృతివనంలో శాసనసభ్యులు నరేంద్ర వర్మ శేషగిరిరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాపట్ల పట్టణం నరాలశెట్టివారి పాలెం లో వేంచేసి ఉన్న శ్రీ అష్టలక్ష్మి దేవాలయం పేరు నుండి సీఎం సహాయ నిధికి దేవాలయం ప్రెసిడెంట్ నరాలశెట్టి ప్రకాష్ 40 వేల రూపా యల చెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమారుడు ముప్ప లనేని శ్రీనివాస రావు దంపతులు, మనవడు శేష సుమంత్ దంపతులు, బిజెపి జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారా యణ, పట్టణ టిడిపి అధ్యక్షులు గొలపల శ్రీనివాస్ రావు, మనం విజేత,



నరాలశెట్టి ప్రకాష్, పమిడి భాస్కర రావు, దాసరి యోహాను, అల్లం గోపి, జిట్టా శ్రీను, బూర్లె రామ సుబ్బారావు, బొట్టు కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన

రేపల్లే, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా గురువారం కేంద్ర బృందం సభ్యులు రేపల్లె మండలంలో పర్యటించారు. నేషనల్ మానిటరింగ్ బృంద సభ్యులు లోహిత్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి మండలంలోని సింగుపాలెం , గుడికాయలంక గ్రామాలను సందర్శించి పనులు పరిశీలించారు. ఉపాధిహామీ, సీసీ రోడ్లు, నర్సరీ, రక్షిత మంచినీటి పథకం, వన నర్సరీ, అంగన్వాడి కేంద్రం, ఆరోగ్య ఉప కేంద్రం పరిశీలించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ప్రజల కు అందిస్తున్న సేవలను వివరించారు. గ్రామాల్లో ఉన్న ఇళ్ల సంఖ్య, జాబ్ కార్డులు, కూలీల సంఖ్య, కల్పించిన పని దినాలు, చెల్లించిన



పేమెంట్ తదితర వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీల్లో రికార్డులను పరిశీలించి గ్రామ ఓటర్లు, కులాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శోభారాణి పిఓపిఆర్డి ప్రసాదరావు, ఏపీడీ సిహెచ్ సువార్త, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ఏపీవో సుబ్బరాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర పై వ్యాసరచన పోటీలు

బాపట్ల, మేజర్‌న్యూస్: సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు, పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం,స్ఫూర్తి కల్పించే సదుద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ ఆదేశలతో అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పలు స్కూళ్లు, కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల నియంత్రణలో యువత పాత్ర అను అంశంపై వ్యాస రచన పోటీలను జిల్లా పోలీస్ అధికారులు నిర్వహిం చారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 31వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పలు స్కూల్ లు, కళాశాల లోని విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో



యువత పాత్ర అను అంశంపై పోలీస్ అధి కారు లు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమాల వల్ల విద్యార్థి దశ నుంచే సమాజం, పోలీస్ వ్యవస్థ, చట్టాలు, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన పెరుగుతుందన్నారు.

## త్రాగునీరు మరో గంట సరఫరాకు ఆదేశాలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పరిధిలోని పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు.22వ వార్డు బ్యాంకర్స్ కాలనీ నందు కొంత కాలంగా ఉపయోగంలో లేని మునిసిపల్ పార్కును పరిశీలించి ,పార్కు సుందరీకరణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసి సాధ్యమైనంత త్వరలో ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశిం చారు. విజయలక్ష్మి పురం రామ కృష్ణ సేవా సమాజం వద్ద రోడ్డు పల్లముగా ఉండి నీరు నిలబడే ప్రాంతాన్ని పరిశీలి ంచారు. అనంతరం11 వ వార్డు దేవుని మాన్యం నందు పర్యటించి త్రాగు నీటి సరఫరా గురించి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు త్రాగునీటి సరఫరా సమయం తక్కువగా ఉన్నదని ప్రజలు ఆయనకు తెలుపగా ప్రస్తుతం సరఫరా



అవుతున్న సమయం కంటే మరొక గంట అదనముగా నీటి సరఫరా చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్.కరుణా, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థులకు పతాకాల పంట

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సెంటెన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు ఇటీవల జెఎన్టియుకె యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో పతకాల పంటను సృష్టించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు గురువారం ప్రకటనలో సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జగదీష్ బాబు మాట్లాడుతూ జేఎన్టీయూ కాకినాడ ఈ నెల 22న తమ సెంటెన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో యూనివర్సిటీ స్థాయి ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ కం సెలక్షన్ ట్రైల్స్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల నుంచి 50 మందికి పైగా విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలిపారు.



వీరిలో సెయింట్ ఆన్స్ విద్యార్థులు 6 గురికి స్వర్ణ పతకాలు, ఒక వెండి పతకం సాధించారన్నారు. అనంతరం కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు పతకాలు సాధించిన సెంటెన్స్ విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## రోగులకు సత్వర సేవలందించాలి: కమీషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రాల నందు ప్రజలకు అందిస్తున్న సేవలు,అవసరమైన సౌకర్యాల గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చు రోగులకు సకాలంలో అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పరిధిలోని 2,3,4,6 వ సచివాలయాలను మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంటి పన్నులు,ఖాళీ స్థలం పన్నులు నీటి చార్జీల వసూళ్ల వివరాలు కార్యదర్శులను అడిగి తెలుసుకు న్నారు. వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. వసూళ్ల విషయంలో ఎటువంటి అలస త్వం వహించకూడదని ఆయన సిబ్బందికి ఆదేశించారు.రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేసారు.4 వ సచివాలయం నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపెయిన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆధార్ లేని ప్రతి ఒక్కరు కూడా ఈ ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా ఆధార్ పొందగలరని ఆయన అన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం



నగరం, మేజర్‌న్యూస్: రైతు సమస్యల పరిష్కారమే ధ్యే యంగా గ్రామ సభలు నిర్వహించి సమస్యలు పరిష్క రిస్తున్నామని మండల తహశీల్దారు జి. నాంచారయ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన నగరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టాదారులు భూమి విషయంలో ఎలాంటి సమస్యలున్నా అర్జీల రూపంలో తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సభలో రైతులకు చెందిన భూ సమస్యల పరిష్కారానికి 40 అర్జీలు వచ్చాయని, వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశీల్దారు నాంచారయ్య తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంకొల్లు రామ కృష్ణ, డిప్యూటీ తహసీల్దారు ఎన్. సత్య నారాయణ, సర్వేయర్లు, విఆర్ఓలు, విఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు కొరత లేకుండా సిద్ధం చేయాలి:కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు కొరత లేకుండా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వ్యవసాయ, ఉద్యాన శాఖ మార్క్ ఫెడ్, ఎపిఎంఐపి శాఖల అధికారులతో సమావేశమై జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఎ ప్రాంతంలో ఎంత విస్తీర్ణంలో ఏ పంట వేశారు, అందుకు అవసరమైన ఎరువుల డిమాండ్ ఎంత, మార్క్ ఫెడ్ నుండి జిల్లాకు ఎంత సరఫరా అవుచున్నది ప్రతి రోజు



నివేదిక సమర్పించాలని జిల్లాకలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరత లేదని రైతులకు అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో వున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖఅధికారి, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఎరువుల డిమాండ్, సప్లయ్ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యానవన పంటలు ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. అలాగే ఉద్యాన పంటలకు సంబంధించి కూడా సంబంధిత రైతులకు ఎరువుల కొరత లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్, ఎపిఎంఐపి పిడి రమణ, మార్క్ ఫెడ్ డిఎం హరికృష్ణ పాల్గొన్నారు.

## వసతి గృహాలను ఎంపిడివో ఆకస్మిక తనిఖీలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రం మద్దిపాడులోని ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర వసతి కేంద్రాలను స్థానిక ఎంపీడీవో వి. జ్యోతి ఆకస్మిక చేపట్టారు. సందర్శనలో భాగంగా ఎంపీడీవో వి.జ్యోతి మాట్లాడుతూ బీసీ బాలుర వసతి సముదాయములో వసతి గృహం స్లాబ్ పెచ్చికలు ఊడిపోతున్నట్లు, బాత్రూములు నిర్వహణ సక్రమంగా నిర్వహించట్లేదని, బాత్రూముల తలుపులు పూర్తిగా విరిగిపోయాయని, నిరుపయోగంగా ఉన్నాయని, మరుగుదొడ్లు వాడుకునే విధంగా లేవని, ఎస్సీ ఎస్టీ బాలుర వసతి సముదాయము చుట్టుపక్కల మురుగునీరు నిలబడుతున్నట్లు, తద్వారా దోమ కాటు ఎక్కువైనట్లు విద్యార్థులు ఆమె దృష్టికి తీసుకు రావడం జరిగింది. వసతి గృహాల నందు సాయంత్రం పూట విద్యార్థులకు పుస్తక పఠనం, నిర్వహణ విషయమై ట్యూషన్ ఉపాధ్యాయులు లేకపోవడం ఏమిటని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లో మౌలిక వసతులపై ఉన్నత స్థాయి అధికారులకు నివేదికను అందించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీడీవో జ్యోతి విద్యార్థులకు హామీ ఇచ్చారు. వీరి వెంట ఇంచార్జ్ ఈవోపీఆర్డి ఆశాజ్యోతి వసతి గృహాల వార్డెన్స్ తదితరులు ఉన్నారు.



## వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నిడమానూరు గ్రామంలో విష జ్వరాలు అలుముకోకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ వడిముక్కల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది గ్రామం మొత్తం బ్లీచింగ్ తో శానిటేషన్ చేశారు. త్రాగునీటి బావులు,వాటర్ ట్యాంక్‌లో బ్లీచింగ్ చల్లించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా ప్రజలు తమ దృష్టికి తేవాలని, అప్పటికప్పుడే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, ఏఎన్ఎమ్ లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నోరు అదుపులో పెట్టుకో పేర్ని నాని

**మాజీ పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి పై వైయస్సార్ కాంగ్రెస్ నాయకుడు పేర్ని నాని ఆకులు చవాకులు పేలుతున్నాడని నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని అదే కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అన్నా చెల్లెలు కుటుంబ ఆస్తి తగాదాలలో పేర్ని నాని తలదూర్చి వైయస్ షర్మిలారెడ్డి చులకనగా మాట్లాడటం నానికి మంచి పద్ధతి కాదన్నారు. ఈ విషయంలో దమ్ము ధైర్యం ఉంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి విలేకరులు అడిగిన ప్రశ్నలకు అన్నిటికీ సమాధానం చెప్పి నిరూపించుకోవాలని జగన్ కు సవాల్ విసిరారు. పేర్ని నాని చిల్లరగా సినిమా డైలాగులతో షర్మిలమ్మను పోల్చడం



పేర్ని నాని చిల్లరతనానికి నిదర్శనమని సతీష్ అన్నారు. అక్క చెల్లెమ్మలు అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ సొంత చెల్లి మీద తల్లి మీద కేసులు ఎందుకు వేశాడో, తనపై 9ఈడీ కేసులు, 18 సిబిఐ కేసులు ఎందుకు ఉన్నాయో ప్రజలకు వివరించాలని తల్లికి చెల్లికి ఇచ్చిన ప్రేమగా ఇచ్చిన ఆస్తులను మళ్లీ లాక్కోవడం ఒక అన్నను ప్రపంచంలో ఎక్కడా చూడలేదని.జగన్‌ను అరెస్టు చేపించాలని వైయస్ షర్మిల కుట్ర పన్నుతున్నారని షేర్లు విత్ డ్రా చేసుకోవడం ద్వారా కొత్త ప్రచారానికి వైయస్సార్ పార్టీ నాయకులు తెర లేపుతున్నారని పూర్తిగా అవాస్తవం అని.పది సంవత్సరాలు తనపై ఉన్న కేసులకు కనీసం ఒక్కసారి కూడా కోర్టుకు వెళ్లలేదని రాబోవు మూడు నాలుగు నెలల్లో కచ్చితంగా సిబిఐ కోర్టు జగన్‌ను జైల్లో పెడుతుందన్నారు. ఇందులో ఎటువంటి సందేహం ఉండదని కాంగ్రెస్ పార్టీని కానీ వైయస్ షర్మిలరెడ్డిని కానీ విమర్శిస్తే తాము చూస్తూ ఊరుకోమని శ్రీపతి సతీష్ హెచ్చరించారు.

## ఎంపిటిసి వెంకట్రావును విచారించిన అధికారులు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య అధికారిని ఎం వైష్ణవిపై సర్వసభ్య సమావేశంలో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వైద్యురాలు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఫిర్యాదు ఇచ్చారు. స్పందించిన కలెక్టర్ కొత్తపట్నం ఎంపీటీసీ రామలింగం వెంకతరావును విచారణ చేపట్టమని ఆదేశాలు ఇవ్వడంతో ప్రాథమిక విచారణ చేపట్టామని సంబంధిత నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించడం జరుగుతుందని ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. బుధవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి. చిరంజీవి ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న జిల్లా వైద్యాధికారి సురేష్‌లు విచారణ చేపట్టారు. మహిళా ఉద్యోగిపై అనరాని మాటలు అనుచిత వ్యాఖ్యలు చేశావని దానికి గల కారణం అడుగగా తనను వ్యక్తిగతంగా సంబోధించి, సర్పంచిని సమావేశాలకు రానివ్వకుండా అడ్డుకున్నానని ఆరోపించిందన్నారు. సుమారు రెండు గంటలసేపు విచారణ కొనసాగింది. అధికారులు సమావేశంలో సంబోధించిన వీడియో క్లిప్పింగును చూపించగా దానిపై అలా మాట్లాడలేదని దానికి రెండు అర్థాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఒక దశలో మీకు నన్ను విచారించే హక్కు లేదని అన్నట్లు తెలిసింది. దీనికి స్పందించిన ఆర్డిఓ లక్ష్మీప్రసన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మాత్రమే విచారణకు రావడం జరిగిందని అన్నారు. నీవు మాట్లాడిందంతా పేపర్ మీద రాసి ఇవ్వాలని సూచించారు. అనంతరం ఫిర్యాదు చేసిన వైద్యురాలు వైష్ణవిని కూడా విచారించి జరిగినది లిఖితపూర్వకంగా రాయించడం జరిగింది. దీంతో పాటు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులతో కూడా జరిగిన అంశంపై నివేదికను ఇవ్వాలని కోరారు. విచారించిన నివేదికను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు సమర్పించడం జరుగుతుందని ఆర్డీవో లక్ష్మీప్రసన్న తెలిపారు. ఈ విచారణలో మండల అభివృద్ధి అధికారి శ్రీకృష్ణ, ఈఓఆర్‌డి వేణుగోపాల కృష్ణమూర్తి, మండల తహసిల్దార్ మధుసూదన్‌రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థి సుబ్బారావుకు ఘన నివాళి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : పాఠశాల పూర్వ విద్యార్థి పి సుబ్బారావుకు ఘనంగా నివాళు లర్పించడం జరిగిందని కొత్తపట్నం ఎస్సై సుధాకర్ తెలిపారు. గురువారం ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గత సంవత్సరం మృతి చెందిన సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆయన ఏ ఆర్ కానిస్టేబుల్ గా పనిచేసే వాడని ఆయన మృతికి పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నివాళు లర్పించడం జరిగిందన్నారు. అనంతరం సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు చెంచు పున్నయ్య, ఉపాధ్యాయులు నగేష్, హెడ్ కానిస్టేబుల్ పాండురంగారావు, కానిస్టేబుల్ సుబ్బారెడ్డి, మహిళా పోలీస్ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.


## చీమకుర్తి పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం. 124/2022/ఎ1 **బహిరంగ వేలము నోటీసు** తేది : 24-10-2024

చీమకుర్తి పురపాలక సంఘంకి చెందిన దినవారి మార్కెటు మరియు జంతు వధశాల, రుసుములు 2024-25 సంవత్సరమునకు అనగా తేది. 01-11-2024 నుండి తేది. 31-03-2025 వరకు వసూలు చేసుకునే హక్కు తేది. 28-10-2024 సోమవారం ఉదయము 11.30 గం॥లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

| వ.నెం. | మార్కెట్లు మరియు జంతు వధశాల పేర్లు | దాఖలు చేయవలసిన సాల్వేన్సి మొత్తము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | దినవారి మార్కెటు | 1,50,000/- | 50,000/- |
| 2. | జంతు వధశాల (కభేళ) మరియు మాంసము, చేపల మార్కెట్ల రుసుము వసూలు చేసుకొనే హక్కు | 1,00,000/- | 25,000/- |
| 3. | చీమకుర్తి నగర పంచాయితీకి చెందిన శ్రీమతి మాజేటి సువర్చలా దేవి మెమోరియల్ కూరగాయల మార్కెట్టు నందు 1 నుండి 13 షాపురూములు | ఒక్కొక్కషాప్‌కి 1,00,000/- | 25,000/- |

పై నమోదు పరచిన మార్కెట్లు యొక్క బహిరంగ వేలము పాటలు మునిసిపల్ కమీషనరు గారిచే గాని, వారి అనుమతి పొందిన అధికారిచే గాని నిర్వహించబడును. వేలం పాటను రద్దు చేయుటకు మరియు తిరిగి వేలము నిర్వహించుటకు కమీషనరు వారికి అధికారము కలదు. ఇతర వివరములు ఈ కార్యాలయపు పని చేయు వేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

కమీషనరు
చీమకుర్తి పురపాలక సంఘం

## MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
## GIDDALUR NAGARA PANCHAYAT-GIDDALUR

Roc.No. 357/2024/E1 **LETTER OF INVITATION** Dated. 23-10-2024

Giddalur Nagara panchayat Intends to engage the services of the Organizations having similar experience, for ensuring 3rd Party Quality Control check on the works taken up in Giddalur Nagara Panchayat works for the period 3 years.

Sealed Quotations are invited from the Organizations / Engineering Colleges / Government firms having similar experience in the respective field.

The Interested firms who are having past experience in these consultancy services and financial capability to undere take the above scope of work can be obtained the document containing detailed scope of work, terms & conditions, from Office of the Commissioner, Giddalur Nagara Panchayat in office working hours.

**Schedule Cost : Rs. 5,000/-**

| | |
|---|---|
| Last Date for Issue of tender schedules | : 23-10-2024 upto 1.00 pm |
| Receipt of Bids | : 23-10-2024 upto 3.00 pm |
| Last Date for Submission of applications | : 27-10-2024 upto 3.30 pm |
| Opening of Bids | : 27-10-2024 @ 4.00 pm |

The Commissioner, Giddalur Nagara Panchayat reserves the right to reject any or all the proposals or to split up the work among all the firms received without assigning any reasons there for.

**Commissioner**
**Giddalur Nagara Panchayat**

# గ్రాడ్యుయేట్ ఎన్నికలకు పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలి: మంత్రి అనగాని

రేపల్లే, మేజర్‌న్యూస్: కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలకు పట్టభద్రులందరూ దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియ పై పార్టీ శ్రేణులకు అవగాహనా కల్పించారు. కృష్ణ గుంటూరు జిల్లాల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభ్యర్థిగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి పార్టీ శ్రేణులు అంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ అభ్యర్థుల లను ఓటర్లుగా నమోదు చేసే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకొని ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఓటర్లంతా దరఖాస్తు చేసుకునేలాగా ఆయా ప్రాంతాల నాయకులు సంఘటన కృషిచేసి ఎక్కువ సంఖ్యలో పట్టపధర్ల ఓట్ల నమోదు ప్రక్రియలు తమ వంతు కృషి చేయాలని కోరారు. నవంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకు నేందుకు అవకాశం ఉన్న నేపథ్యంలో పట్టభద్రులు అందరు ఎమ్మెల్సీ ఎన్నికలకు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు.




గత ఎన్నికల జాబితా లేదని, ప్రస్తుతం అంద రూ నూతనంగా దరఖాస్తు చేసుకోవాలనే విషయాన్ని ఓటర్లకు తెలియజేసి చైతన్యపరచాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత నా ఆలపాటి రాజేంద్రప్రసాద్ నాయకులు అనగాని శివప్రసాద్ టిడిపి పట్టణ అధ్యక్షులు పట్టాభి రామారావు, రూరల్ అధ్యక్షుడు రామాంజనేయులు, సుబ్రహ్మణ్యం, జీవి నాగేశ్వరరావు, తేజ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పశుగణన గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అఖిలభారత 21వ పశుగణన గోడపత్రికలను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆవిష్కరించారు. గురువారం కనిగిరిలో పశుగణన గోడపత్రికలు ఆవిష్కరించిన అనంతరం పశుగణన నమోదులో పొరపాటు జరగకుండా పరిశీలించి చేయాలని అదేవిధంగా మండలంలో ఎక్కువ మంది పశుపోషణపై ఆధారపడి ఉన్నారని పశువైద్యులు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ మునీర్ మాట్లాడుతూ మండలంలో 13025 కుటుంబాలను గుర్తించి 16రకాలలో పశుగణన నమోదు డిజిటల్ ప్రక్రియలో చేపడుతున్నట్లు ప్రతి రెండువేల కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించినట్లు ఈనెల



25వతేది నుండి నాలుగు నెలలపాటు అంటే వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలవరకు జరుగునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, సి.ఎస్.పురం పశువైద్యసహాయ సంచాలకులు డాక్టర్ రమేష్, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి, మండల పశువైద్యాధికారి డాక్టర్ మునీర్, రైతులు కె.వెంకటకొండయ్య తదితరులు ఉన్నారు.

# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: సామూహిక నట్టల నివారణ కార్యక్రమాన్ని గొర్రెలు, మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలలో గొర్రెలు, మేకలలో సామూహిక నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించడంతోపాటు 21వ జాతీయ పశుగణన నమోదు గోడపత్రికలను గురువారం ఆవిష్కరించారు. పశుగణన నమోదు పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. వ్యాధుల నివారణ, ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు పశుపోషకులకు సూచనలు, సలహాలు ఇస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు నందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షులు తోడేటి గోపి, డైరెక్టర్లు నంబుల కొండయ్య, రామకృష్ణ, ఐఎస్డిపి



అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, కనిగిరి, సి.ఎస్.పురం పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రమేష్, మండల పశు వైద్యాధికారులు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ మునీర్, డాక్టర్ శ్రీసాయి, డాక్టర్ హనుమా సాహెబ్, పశు వైద్యులు ప్రశాంతి, చాంద్ బాషా, పశువైద్య సహాయకులు పాల్గొన్నారు.

# పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: పంటల బీమా పథకానికి రైతుల పేర్ల నమోదు ప్రక్రియ వేగంగా చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పంటల బీమా పథకం అమలు తీరుపై వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ బి రాజశేఖర్ అన్ని జిల్లాల కలెక్టర్లు వ్యవసాయ శాఖ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం రాష్ట్ర రాజధాని నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా తరుపున స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, హాజరయ్యారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ కలెక్టరేట్లోనే సమావేశమయ్యారు. పంటల బీమా పథకానికి రైతులే ప్రీమియం చెల్లించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్ 15వ తేదీ నాటికి పంటల బీమా నమోదు ప్రక్రియ ముగించాలన్నారు. సి ఎస్ సి సెంటరు లేదా సచివాలయాలకు వచ్చి రైతులు తమ ప్రీమియాన్ని చెల్లించవచ్చన్నారు. సి సి ఆర్ సి కార్డుదారులకు లబ్ధి చేకూర్చడానికి



ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులకు అవగాహన కల్పించడంలో నిర్లిప్తత ఉండరాదన్నారు. ప్రచార కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలలో టాటా సంస్థ సహకారం ఉంటుందన్నారు. పంటల బీమా పథకానికి రైతులు స్వచ్ఛందంగా వచ్చి ప్రీమియం నగదు చెల్లించవచ్చన్నారు. మండలం, గ్రామస్థాయిలో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, ఉద్యానవన శాఖ ఏడి జె జన్నెమ్మ, సిపిఓ శ్రీనివాసరావు, వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా అరెస్ట్

**రూ.7 లక్షలు సొత్తు స్వాధీనం**

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: అక్రమంగా గంజాయి వ్యాపారం చేస్తూ, మోటార్ సైకిల్‌ను దొంగతనం చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులను గురువారం పోలీసులు అరెస్టు చేసినట్లు సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ హాజరత్తయ్య తెలిపారు. గురువారం సాయంత్రం సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన కుంభ గోపి, ఉయ్యాల రవి, తెనాలికి చెందిన చుక్క నాకు గోపి, ముఠా సభ్యులుగా ఏర్పడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 13 మోటార్ సైకిల్ ను దొంగతనం చేసి అతి తక్కువ ధరకు విక్రయించి జల్సాలు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. అధిక ధన ఆశతో గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకుని ఒరిస్సా ప్రాంతం నుండి రెండు కేజీల గంజాయిని అక్రమంగా తీసుకుని వచ్చి సింగరాయకొండ మండలం మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని పోలేరమ్మ గుడి వద్ద చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తుండగా గురువారం మధ్యాహ్నం సింగరాయకొండ సర్కి ఇన్స్పెక్టర్ హాజరత్తయ్య సిబ్బందితో కలిసి వారిని అదుపులోనికి తీసుకున్నారు.




వారి వద్ద నుండి 2 కేజీల గంజాయిని, నాలుగు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. వీరి వద్ద అక్రమంగా మోటార్ సైకిళ్ళు కొనుగోలు చేసిన మొటిమల గ్రామానికి చెందిన కోడూరి సుబ్బారెడ్డి, జై పంగులూరు గ్రామానికి చెందిన రాగిపోయిన వాసును అదుపులోనికి తీసుకున్నట్టు సీఐ తెలిపారు. వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తును, ఐదుగురు ముద్దాయిలను కోర్టులో హాజరు పరచడం ఉన్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసును చేధించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హజరత్తయ్య, సింగరాయకొండ ఎస్సై మహేంద్ర, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన తెలిపారు.

# బాలికల వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ

**న్యాయమూర్తి కె.భరత్ చంద్ర**

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహం, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతిగృహలను రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కె.భరత్ చంద్ర గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలో బాలికల కోసం ఏర్పాటు చేసిన అల్పాహారమును రుచి చూసి వారితో పాటు కూర్చొని అల్పాహారాన్ని భుజించారు. వసతిగృహంలో వసతి గదులను తాగునీరు, కిచెన్, టాయిలెట్స్‌లను పరిశీలించారు. వసతి గృహంలో ఎలాంటి సమస్య ఉన్న



మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చునని న్యాయ సేవాధికార సంస్థల సేవలను బాలికలకు తెలియజేశారు. అనంతరం వసతి గృహంలోని రికార్డ్స్, పరిశుభ్రత పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి జయంతి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో కమీషనర్ పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ కమీషనర్ గురువారం నగరంలోని 4వ డివిజన్లోని ఇస్లాంపేట సచివాలయ పరిధిలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా, అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో గల బిలాల్ హెూటల్ వ్యర్థాలను పక్కనే ఉన్న కాలువలో వదలటం వల్ల ఆ కాలువలో మురుగు అంత కూడా రోడ్ పైన వస్తుంది అని ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా అక్కడి స్థానికులు కమీషనర్‌ని కోరగా, దేనికి స్పందించిన కమీషనర్ నిన్ననే ఈ



సమస్యను తామే స్వయముగా చూసి, హెూటల్ యాజమాన్యానికి నోటీసిలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. మరల ఇదే సమస్య పునరావృతం ఐన యెడల హెూటల్‌పై చర్యలు తీసుకోగలమని తెలిపారు. ఈ పర్యటనలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్‌తో పాటు, 4వ డివిజన్ కార్పొరేటర్, 4వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు, నగర పాలక సంస్థ యంఇ, యంహెచ్‌ఓ, ఎఇ, టిపిఓ, టిపిఎస్, ఎస్ఎస్, ఎస్సై, డివిజన్ నాయకులు, ఇస్లాంపేట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల మనుగడకు అడుగడుగునా అవరోధాలు

రేపల్లే, మేజర్‌న్యూస్: లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా( ఎల్ఐసి) లో ఏజెంట్లుగా చేరి సంస్థ అభివృద్ధి కోసం కుటుంబ పోషణ కోసం సమాజంలో గౌరవంగా బతకటానికి ఎల్ఐసి ఏజెంట్లుగా కొనసాగుతున్న లక్షలాదిమంది ఏజెంట్ల మనుగడకు యాజమాన్యం అడుగడుగునా అవరోధాలు సృష్టిస్తూ ఎల్ఐసి ని ప్రైవేటు సంస్థలకు ధారా దత్తం చేయటానికి నక్క జిత్తుల పన్నాగం పన్నుతున్నారని లియాఫీ ఆల్ ఇండియా సెక్రెటరీ జనరల్ భీమిశెట్టి మార్కండేయులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాలులో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్ రేపల్లె బ్రాంచ్ ఆత్మీయ ఆహ్వాన సర్వసభ్య సమావేశం లియాఫీ ప్రెసిడెంట్ దబ్బకూటి బసవరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భీమిశెట్టి మాట్లాడుతూ



ఎల్ఐసి ని కాపాడుకోవడానికి ఏజెంట్లు కృషి చేస్తుంటే యాజమాన్యం ఏజెంట్లకు ఉన్న కమీషన్ను తగ్గిస్తూ, పాలసీదారులకు అందించవలసిన బోనసులను తగ్గిస్తూ, ఉన్న పాలసీలను రద్దు చేస్తూ, కొత్త పాలసీలపై అదనమైన ప్రీమియంను, సమీష్టడ్ పెంచడం అన్యాయం అక్రమం అని యాజమాన్యంపై మార్కండేయులు ధ్వజమెత్తారు. దీంతో ఆల్ ఇండియా లో ఉన్న ఎల్ఐసి ఏజెంట్లు తమ తమ వ్యాపారాలను నిలుపుదల చేయటముతో ఇన్సూరెన్స్ రంగం కుదేలవుతుందన్నారు.

# 'సూర్య' కథనానికి స్పందన

**- పిఆర్ అతిథి భవనం మరమ్మతులపై వివరణ**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని పంచాయతీరాజ్ అతిథి భవనం మరమ్మతులు చేపట్టకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గురువారం నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన కథనానికి పంచాయతీరాజ్ అధికారులు స్పందించి వెంటనే స్థానిక అధికారులకు మరమ్మతుల ప్రతిపాదనలు తయారుచేసి మంజూరు అయిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ కందుకూరు కార్యనిర్వాహక ఇంజనీరు,కనిగిరి డిఇలు జిల్లాఉన్నతాధికారులకు నివేదించారు. సమాజ, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కృషి చేస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని కలిసిన ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని ఆయన కార్యాలయంలో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వంగా కలిశారు.

కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విషయాలు ఇరువురు మాట్లాడుకున్నారు.



# అన్యాయాలు, అక్రమాలే అజెండాగా ఐదేళ్ల పాలన

## జగన్మోహన్ రెడ్డిపై నిప్పులు చేరిగిన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి



రేపల్లే, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి జగన్.. ఓగంజాయి మొక్క అని అన్యాయాలు, అక్రమాలు, దోపిడీ, దౌర్జన్యాలతో ఐదేళ్లు రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన వ్యక్తి అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలపై నిప్పులు చెరిగారు. జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా లేకపోయినా సిగ్గు విడిచి రాష్ట్ర మంత్రి లోకేష్ పై విమర్శలు చేయడం విచారకరమన్నారు. మంత్రి లోకేష్ మంచి ఆశయాలతో యువత భవిష్యత్తుకు బాటలు వేయడానికి అనేక కంపెనీలను అమరావతి, విశాఖ, అనంతపురం, తిరుపతి పట్టణాలకు తీసుకురావడానికి కృషి చేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని చెప్పారు. మాజీ మంత్రి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనను కృష్ణ.. గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజా ప్రభుత్వం అని ప్రజా సంక్షేమాన్ని కోరే ప్రభుత్వం అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశంసించారు. 125 రోజుల పాలనా కాలంలో గాడిదప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. తెనాలిలో మహిళ చనిపోతే ప్రతిపక్ష హోదా లేకపోయినా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన వ్యక్తి బాధ్యత లేకుండా నేరస్థుడు టిడిపి పార్టీకి చెందిన వ్యక్తి అంటూ మాట్లాడటం అవివేకమన్నారు. యువతరాన్ని నిర్వీర్యం చేసి గంజాయివనంగా రాష్ట్రాన్ని మార్చింది నీవు కాదా అని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రంలో విధ్వంసకర వాతావరణము సృష్టించింది నీవు కదా అన్నారు. వరదలు వస్తే కోటి రూపాయలు ఇస్తున్నానని ప్రకటించిన నీవు కోటి రూపాయలు ఎవరికి ఇచ్చావని ప్రశ్నించారు. తండ్రి పాలన అడ్డం పెట్టుకొని రాష్ట్రాన్ని దోసేసావని అలాంటి నిన్ను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లే దన్నారు. నీ నటనను ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని, నీ పాలనకు చమర గీతం పాడారని గుర్తు చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీలో ఉన్న నన్ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దొనకొండ పారిశ్రామిక కారిడర్ అభివృద్ధికి సహకరించాలి:గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో అసంపూర్తిగా ఉన్న త్రాగు నీటి ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు సహకరించాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. వెనుకబడిన దర్శి ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి కి సహకరించాలని కోరారు. దొనకొండలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కేంద్ర పౌర విమానా ధ్యాన శాఖ మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహకారం అందించాలని కోరారు దొనకొండలో వలసలను నివారించేందుకు పారిశ్రామిక అభివృద్ధి ఎంతైనా అవసరమనికూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా మంత్రివర్యులు పెద్దలు సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ ముందుకు నడిపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగొట్టిపాటి రవికుమార్ క్యాంప్ ఆఫీస్ నందు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు సమావేశమై వివిధ అంశములపై చర్చించారు. జిల్లాకు చెందిన దామచర్ల సత్య, నూకసాని బాలాజీ, పిల్లి మాణిక్యాలరావు, లంక దినకర్లకు రాష్ట్రస్థాయి వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లగా నియమించినందుకు గాను ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేసినారు సదరు చైర్మన్‌లకు అభినందనలు తెలియజేసినారు. ఈనెల 29న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో వెలుగొండ ప్రాజెక్టును సందర్శించి పురోగతి పనులపై చర్చించుటకు నిర్ణయించారు. అదేవిధంగా గుండ్లకమ్మ, ఇతర నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చించుటకు నిర్ణయించారు. సాగునీటి సంఘాలు, సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించటానికి చర్చించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాలవీరాంజనేయులు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పర్చూరు ఎమ్మెల్యే, ఏలూరు సాంబశివరావు కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి,గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, దర్శి నియో జకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి ఎర్రగొండపాలెం ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు మారిటైమ్ బోర్డు చైర్మన్ సత్యా, పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి ప్రతినిధి బెజవాడ సురేష్ రెడ్డి, ఒంగోలు జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొన్నారు.

# డిసెంబర్ నెలాఖరులోపు వరి పంటకు బీమా చేయించుకోవాలి : కలెక్టర్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2024-25 సంవత్సరం రబీ సీజన్‌లో వరి పంటకు ఈ ఏడాది డిసెంబరు నెలాఖరులోపు రైతులు పంటల బీమా చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. అమరావతి సచివాలయం నుంచి వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ కూడా పాల్గొన్నారు. జిల్లాల వారీగా పంటలు సాగవుతున్న తీరు, బీమా, తదితర అంశాలపై రాజశేఖర్ సమీక్షించారు. అనంతరం ఆయా అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. వరి పంటకు డిసెంబరు 31 లోపు, జొన్న, శనగ, మినుము, మొక్కజొన్న, మిరప పంటలకు మాత్రం డిసెంబరు 15 లోపు ప్రభుత్వం నిర్ణయించిన బీమా ప్రీమియం చెల్లించేలా చూడాలని ఆమె చెప్పారు. పంట రుణాలు తీసుకునే సమయంలోనే ప్రీమియం డబ్బులను బ్యాంకులు మినహాంచుకునేలా రైతులు అంగీకారం తెలపవచ్చని, రుణాలు తీసుకోని వారు విడిగా కూడా చెల్లించవచ్చని, బీమా అనేది స్వచ్ఛందమని స్పష్టం చేశారు. ఈ గడువు తేదీలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో సి.పి.ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, ఉద్యాన శాఖ అధికారులు, లీడ్ బ్యాంకు, పి.డి.సి.సి బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో జాప్యం లేకుండా చూడాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: రేషన్ సరుకుల పంపిణీ, సరఫరాలో ఎన్ఫోర్స్మెంట్ మరింత సమర్థంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ స్పష్టం చేశారు. ఇటీవల బదిలీల అనంతరం పౌర సరఫరాలశాఖలో కొత్త అధికారులు జిల్లాకు వచ్చినందున వారితో గురువారం కలెక్టరేట్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రేషన్ సరుకుల పంపిణీలో జాప్యం లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి పరిష్కరించాలని వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డి.ఎస్.ఓ. ఎస్.పద్మ శ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 26న ఒంగోలుకు మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 26వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు నగరంలోని రామ్ నగర్ రెండో లైన్‌లో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30కి టిడిపి జిల్లా కార్యాలయంలో జరుగు పార్టీ సభ్యత్వ నమోదు, స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 12 గంటలకు ఒంగోలులో దక్షిణ బైపాస్ రోడ్డులోని సాయి ఐటిఏ కన్వెన్షన్‌లో జరుగు 43వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డెంటల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారు. 2 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 5కి ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 27వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు తర్లుపాడులో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో పాఠశాల 75 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించు వజ్రోత్సవ వేడుకకలో పాల్గొన్నారు. 1 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

# మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మాతృమూర్తి స్వర్గీయ వాకా పెద్ద కోటమ్మ సంస్మరణ కార్యక్రమంలో మాజీ మంత్రి సురేష్, మాజీ ఎమ్మెల్యేలు



మర్రిపూడి, మేజర్‌న్యూస్: మండలంలోని గుండ్ల సముద్రంలో గురువారం జరిగిన మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి మాతృమూర్తి దివంగత పెదకోటమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యేలు అన్న వెంకట రాంబాబు, ఉడుముల శ్రీనివాస రెడ్డిలు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మాజీ ఎంపీపీ కే నరసింహారావు, మాజీ జెడ్పిటిసి సాయి రాజేశ్వరరావు, టిడిపి నాయకులు వరికుంట అనిల్, ఓబుల్‌రెడ్డి, రసూల్ యాసిన్, వైసిపి నాయకులు సానికొమ్మ శ్రీనివాస్‌రెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి, తూమాటి నరసింహారెడ్డి, గుంటూరు పిచ్చిరెడ్డి, సీసీ కేర్ శ్రీనివాస్ రెడ్డి, హనీమూన్ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల రమణారెడ్డి, మర్రిపూడి మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా లక్షాదికారి కావాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి మహిళా లక్షాధికారిని కావడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంకు అధ్యక్షురాలు సి.హెచ్ ధనలక్ష్మి అధ్యక్షత వహించగా ఎం.పి.డి .ఓ అద్దురి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ మహిళా సంఘాలు క్రమం తప్పక సమావేశాలు నిర్వహించుకొంటూ , పొదుపులు అప్పులు సకాలములో చెల్లించాలని తెలియజేయజేశారు. ఎ.పి.ఎం శీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ లక్షాధికారిణి చేయటమే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఏకైక ధ్యేయముగా పనిచెస్తున్నాయని ,ప్రభుత్వ పదకాలు అంది పుచ్చుకొని ప్రభుత్వ కలను నిజం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో సమాఖ్య సెక్రటరీ బి.నాగలక్ష్మి ,వైస్ ప్రెసిడెంట్ శివ కుమారి, సి.సిలు సి హెచ్ రాఘవులు ,శివకోటేశ్వర రావు, శివ ప్రభ, అకౌంటెంట్ లక్ష్మి గ్రామ సంఘ ప్రెసిడెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## వగ్గంపల్లి పాఠశాలకు నీటి వసతి కల్పించిన సర్పంచ్



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వగ్గంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బీసీ (కాలనీ)కి వగ్గంపల్లి సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య నీటి వసతి కల్పించారు. పాఠశాలలో నీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన విద్యార్థులకు నీటి వసతి ఏర్పాటు చేసేందుకు మోటార్ బిగించి నీటి పైప్లైన్ ఏర్పాటు చేసి పాఠశాల భవనం పైన మంచినీటి ట్యాంక్ ఏర్పాటు చేసి విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి వసతి కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో సమస్యలు సమస్యలు వివరించారు. పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తారని సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య హామీ ఇచ్చారు.

## సభ్యత్వ నమోదు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరి జన ప్రాథమిక ఉన్నత పాఠశాల, మల్లికార్జునపురం ఏపీ మోడల్ పాఠశాలలో తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం మార్కాపురం, కనిగిరి డివిజన్ సంయుక్త శాఖల సభ్య త్వ నమోదు కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు. టి.ఎన్. యు. ఎస్ వి.బాల గురువులు, అధ్యక్షులు ఎస్.కె. హెచ్ రెహమాన్, ఎం.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎం.ప్రసాద్, ఎస్.కె రహంతుల్లా సభ్యత కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కరించడానికే ప్రజా వేదిక



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికె ప్రజా వేదిక అని శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు అన్నారు. కర్లపాలెం గణపవరం రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ



కురిచేడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల భోజన శాల భోజన మెనూలను పరిశీలించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులకు మధ్యాహ్నం భోజనం పరిశీలించవలసిందిగా సూచించారు. అందులో భాగంగా కురిచేడు మండలంలో మండల విద్యాశాఖ అధికారులు వస్త్రా నాయక్, సుబ్బారావు, ఎమ్మార్సీలు గురువారం ఒక్క రోజులోనే 12 పాఠశాలలను పరిశీలించడం జరిగింది. వీరి పరిశీలనలో భోజనశాలలో ఏర్పాటు చేసే వంటలు విద్యార్థులు రుచికరంగా భోం చేస్తున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజనశాల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉన్నదా లేదా విద్యార్థులు ఎంతమంది వచ్చారు అనే విషయాలను పరిశీలించటం జరిగింది. ఇప్పటివరకు పాఠశాలలో అమలుపరుస్తున్న మధ్యాహ్నం భోజన పథకంలోని మెనూ జిల్లాల వారీగా విద్యార్థులకు అనవుగా ఇష్టంగా వారి అభిరుచికి తగ్గట్టుగ ఉండే మెన్యును ఏర్పాటు చేయాలని తలంపుతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొని అందులో భాగంగా అధికారులకు ప్రతి పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులు భోజనాలను ఇష్టంగా బోజనం చేస్తున్నారా విద్యార్థులందరికీ ఈ మెనూలో చూపబడిన కూరలు ఇష్టంతో తింటున్నారా అఇష్టంగా భోం చేస్తున్నారా అని ఈ విద్యార్థులను అడిగి వారి అభిప్రాయాలను సేకరించడం జరిగింది. అదేవిధంగా ఆ పాఠశాల పరిసరాలను పరిశీలించడం జరిగింది. పరిశీలించిన అనంతరం ఆ విషయాలను ఉన్నత విద్యాశాఖ అధికారులకు తెలియజేయడం జరిగిందని స్థానిక విద్యాశాఖ అధికారి వస్త్రా నాయక్ తెలియపరిచారు.

# సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన కాకాని, బుర్రా



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్దిపూడి గ్రామ సర్పంచ్ కూనం అనిల్ రెడ్డి ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే. నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం అనిల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అనిల్ రెడ్డి మృతి పట్ల అన్నగారైన కూనం రాఘవ రెడ్డితో వారు మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసి, ప్రతి ఏడాది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎంతో మంది రోగులకు ఉచిత మందులు పంపిణీ చేసి ప్రజల మన్నలను పొందిన అనిల్ రెడ్డి మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. వారి వెంట రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాల సింగారెడ్డి, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రముఖ పారిశ్రామికవేత్త రవి కిరణ్ పుట్టినరోజు వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు వేములపల్లి రవి కిరణ్ 50వ పుట్టినరోజు వేడుకలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అమృతలూరు మాజీ ఎంపీపీ మైనేని రత్న ప్రసాద్ మాట్లాడుతూ రవికిరణ్ అనేక సేవా కార్యక్రమాలతో పాటు,పేద వర్గాల విద్యార్థులను చదివించి, ఉన్నత విద్యాభ్యాసం చేయించారన్నారు. అదేవిధంగా విద్య పూర్తి చేసుకున్న పలువురిని తన సంస్థలో పని కల్పించారన్నారు.ప్రస్తుతం వెల్లటూరు హాస్టల్లో విద్యనభ్యసిస్తున్న 200 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్,100 మంది పేద మహిళలకు స్టీలు క్యారేజీలను రవికిరణ్ మిత్ర బృందం అందించారన్నారు. ముందుగా భారీ కేకును కట్ చేసి రవికిరణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజా రవి,కాట్రగడ్డ గోపాల్,కొల్లి రమేష్, పమిడిముక్కల సునీల్,నున్న అజయ్, అమృతలూరి హరి,డొక్కా రామస్వామి,కేతావత్ రమేష్, వీరంకి నాగరాజు, పమిడిముక్కల సుబ్బయ్య,మోటూరు వినీత్,సుంకర ధర్మ, గుత్తా గోపి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పోలీసు అమరవీరుల సంస్మ రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక టీఎం రావు ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు వ్యాసర చన పోటీలు నిర్వహించారు.పోటీలలో 9,10 తరగతు లకు చెందిన సుమారు 49 మంది విద్యార్థులు'సైబర్ నేరాల నివారణ'లో యువత పాత్ర అనే అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ యం శివయ్య మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని,వాటినుండి ప్రజలను కాపాడటానికి యువత కూడా చిన్ననాటి నుండే అప్రమత్తంగా ఉండాలని ఉద్దేశంతో వారి లో ఈ సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించే దుకు ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు సిహెచ్ రామకోటేశ్వరరావు, సిహెచ్ ఉమామహేశ్వరరావు, కోటేశ్వరమ్మ,అనిల్ హక్, లక్ష్మీపా ర్వతి,సత్యరత్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కుసుమకుమారి సేవలు మరువలేనివి



కురిచేడు, మేజర్‌న్యూస్: మండల ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన ఎంపీడీవో కుసుమ కుమారి సేవలు మరువలేనివని టిడిపి సీనియర్ నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ప్రకాశం జిల్లాలోని శక్తివంతమైన మహిళగా ఎంపీడీవో బాధ్యతలు నిర్వహించిన వారిలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న ఎంపీడీవో మన కుసుమకుమారి. అలాగే కురిచేడు మండలం ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై బల్లికురవ వెళ్లిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుసుమ కుమారిని సేవలను గుర్తించి గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సభలో మండలంలోని సీనియర్ టిడిపి నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తక్కువ కాలంలో పనిచేసిన మండల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలను ప్రవేశపెట్టిన మన ఎంపీడీవో కుసుమ కుమారికి ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి వైసిపి పార్టీల నాయకులు ఆవుల వెంకటరెడ్డి ఎన్నాబత్తుల వెంకటసుబ్బయ్య, గొట్టిపాటి రామయ్య, బుల్లం వెంకట నరసయ్య, ఎస్.కె.మస్తాన్వలి, కార్యదర్శులు వెంకట్రావు, చాంద్ బి, జగన్మోహన్ రెడ్డి, బాషా, సర్పంచులు ఎంపీటీసీలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోనలో ఆకుపాటి పూజలు



పామూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శైవ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం భైరవకోనను పామూరు టిడిపి యువ నాయకులు ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటే ష్ కుటుంబ సభ్యులతో గురువారం భైరవకోనను దర్శించి పూజలు నిర్వహించారు. భైరవకోన జలపాతాన్ని వీక్షించారు. కాలభైరవేశ్వర స్వామి, త్రిముఖ దుర్గాంబ, శివలింగాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ దేవస్థాన అర్చకు లు పూలమాలతో సత్కరించి తీర్థప్రసా దాలు అందజేశారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కేంద్ర వైద్యరాలు మౌనిక ఆధ్వర్యంలో ఏఎన్ఎంలకు ఆశా వర్కర్లకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇటీవల కురిసిన వర్షా లకు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాలు బారిన ప్రజలు పడకుండా వారికి పారిశుధ్యంపై ఇంటి పరిసరాలపై పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచు కోవాలని ఇంటింటికీ తిరిగి చెప్పాలని ఆమె తెలిపారు. అలాగే ప్రతి శనివారం డ్రై డే నిర్వహించాలని ఆమె తెలిపారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరు కుటుంబాల వారికి ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మం డలం పేరలి గ్రామంకి చెందిన పులుగు లక్ష్మి దేవమ్మ ,మల్లెల మనోహరమ్మ లు మరణించారు. పేరలి నరసయ్య ,తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పేరలి బాలకృష్ణ మూర్తి గారి సహాయ సహకారంతో కర్లపాలెం మండల టీడీపి పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు ,గేరా. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం ఇరు వురి చేరి 5000 అందజేశారు.ఈ కార్యక్ర మంలో కాగిత విజయ రాజు, దేవరం పాటి రాజా, మద్దిబోయిన బుల్లియ్య, జోగి సురేష్, జోగి రాజేష్, దాసరి రత్న రాజు, శీలం వెంకట రెడ్డి, పులుగు బిల్లిరెడ్డి,జోగి ఇశ్రాయేలు,షేక్ జానిభాషా,షేక్ సుభాని ,జోగి బోజేష్, జోగి రత్నదాసు, గేరా రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాటకు మాట...ఒకరిని మించి మరొకరు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం యాజకీయం గత కొద్ది రోజులుగా ప్రెస్ మీట్‌లతో వాడి వేడిగా సాగుతుంది. కొన్ని రోజుల క్రితం యర్రగొండపాలెం వైఎస్ఆర్‌పీపీ ఎంఎల్ఏ తాటిపర్తి చంద్రశేఖర్ కూటమి ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని పుల్లలచెరువు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ చంద్ర శేఖర్‌పై ఘాటైన విమర్శలు చేశారు. ఈ విమర్శలపై పుల్లలచెరువు వైఎస్ ఆర్పీపీ నాయకులు పుల్లల చెరువులో ప్రెస్ మీట్ పెట్టి టీడీపీ నాయకులపై విమర్శలకు ప్రతి విమర్శలు చేసారు. ఈ పెస్ మీట్‌లు రాజకీయం పార్టీల మధ్య డ్రామా కాస్త



వ్యక్తిగత విమర్శలకు దారి తీసింది. రెండు రోజుల క్రితం మరల యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి వైసిపి నేతలు గత వైసిపి ప్రభుత్వంలో చేసిన అవినీతి అక్రమాల గురించి టీడీపీ నాయకులు తెలియజేశారు. విమర్శలపై స్పందించిన వైసిపి నాయకులలో యర్రగొండపాలెం వైసిపి కార్యాలయం లో గురువారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి టీడీపీ నాయకులు చేసిన విమర్శలను తిప్పికొట్టారు. అధికారంలో వచ్చిన మీరు ప్రజల సమస్యలను తీరుస్తూ అభివృద్ధి పనులు చేయడం మంచిది అని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగితే వ్యక్తిగతంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు అని వైసిపి నాయకులు ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు. మీరు అవినీతి చేశారంటే మీరు అవినీతి చేశారని ఒకరిపై మరొకరు వాదోపవాదనలు చేసుకుంటున్నారు. ఇప్పుడు నియోజకవర్గం మొత్తం ఇదే విషయం చర్చించుకుంటున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఆర్డీటి కమ్యూనిటీ హాల్ నందు శాంతి రామ్ మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్ ఎర్రగొండపాలెం తెలుగుదేశం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శాంతి రామ్ చారిటబుల్ ట్రస్ట్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు, తెలుగుదేశంపార్టీ నాయకులు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్యశిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందిస్తున్న శాంతి మెడికల్ కాలేజ్ జనరల్ హాస్పిటల్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు టిడిపి నాయకులకు. చారిటబుల్ ట్రస్ట్ బృందాన్ని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చంటి. మైనార్టీ నాయకులు ఎస్కే మంజూర్, తాతిరెడ్డిచ తంగిరాల మధుసూదన్ రెడ్డి, హై స్కూల్ ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, ఫౌండేషన్ ఆసుపత్రి సిబ్బంది, వివిధ గ్రామాల నుంచి ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గొట్లగట్టులో కేజీబీవీ, బి సి వసతి గృహాలు ఆకస్మిక తనిఖీ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలం లోని గొట్లగట్టు కస్తూర్బాగాంధీ బాలి కల విద్యాలయాన్ని,బీసీ వసతి గృహాన్ని ఎంపీడీవో డి ఈశ్వరమ్మ గురువారం సందర్శించి పరిశీలించారు. హాజరు పట్టికలతో పాటు వివిధ రికార్డులను తనిఖీ చేశారు. మెనూ సక్రంగా అమలవుతుందా లేదా విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వసతి గృహాలు తనిఖీ చేయటం జరిగిందని అన్నారు. పెదారికట్ల లోని ఎస్ సి బాలుర హాస్టల్‌ని, ఆకస్మికంగా తనిఖీ చేశారు.పిల్లలకు సరైన వసతులు ఉన్నాయాలేదా, మెనుప్రకారం ఆహారం ఇస్తున్నారా? హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నయా? ట్యూటర్స్ సరిగా వస్తున్నారాలేదా తదితర విషయాలను పరిశీలించారు. వీరితోపాటుకేజీబీవీ ప్రత్యేక అధికారి సురేఖ, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానాయుడు తదితరులు ఉన్నారు

## జులుం ప్రదర్శిస్తే తాట తీస్తా: ఎస్ఐ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: గతంలో ఏం జరిగిందో నాకు తెలియదు పద్ధతి మార్చుకోండి.. ఇదే ఫైనల్ వార్నింగ్.. కాదని మండలంలో జులుం ప్రదర్శిస్తే తాట తీస్తానని పుల్లలచెరువు ఎస్సై యల్ సంపత్ కుమార్ రౌడీషీటర్లను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా శాంతికి విఘాతం కలిగించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేరాలకు పాల్పడినా, నేరాలను ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని కౌన్సిలింగ్ చేశారు. మారండి కుటుంబంతో కలిసి సమాజంలో మంచిగా బ్రతకండని సూచించారు. మంచిగా మారిన రౌడీ షీటర్లపై రౌడీ షీట్ తొలగించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. మారని రౌడీ షీటర్లపై పోలీసుల నిఘా ఎప్పటికప్పుడు ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి ఒళ్లు దగ్గర పెట్టుకుని తమ ప్రవర్తనను మార్చుకోవాలన్నారు. దందాలు, పంచాయతీలు మానుకోవాలన్నారు. తమకు రాజకీయ నేతల అండ ఉందని తామేమి చేసినా ఎవరూ ఏమీ చేయలేదని విర్రవీగితే తగిన బుద్ధి చెబుతామన్నారు. ఇకపై ఏదైనా నేరం చేసినా చేయించినా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## బ్రాహ్మణ సత్రాల సలహాదారునిగా టీ.జగన్నాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: అఖిల భారతీయ కరివెన బ్రాహ్మణ సత్ర సముదాయాల నిర్వహణ సలహా దారులుగా తంగిరాల నాగ జగన్నాద్ నియమితులయ్యారు.ఈమేరకు అఖిల భారతీయ కరివెన బ్రాహ్మణ సత్ర సముదాయాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎన్ఆర్. శ్రీనివాస్, డాక్టర్ వేణుగోపాల నుండి గురువారం ఈయనకు అధికారికంగా ఉత్తర్వులు అందాయి. ఈయన గతంలో దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించి పలు సంస్థలు, ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. అలాగే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సైతం పొందారు. ఈ సందర్భంగా టీ.జగన్నాథ్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న అఖిల భారతీయ కరివెన బ్రాహ్మణ సత్ర సముదాయాలకు సంబంధించి తనను సలహాదారునిగా నియమించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సత్ర సముదాయాల అభివృద్ధి కొరకు శాయశక్తుల కృషి చేస్తానని టి.నాగ జగన్నాథ్ అన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్స వాలలో భాగంగా యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, ఎస్సై చౌడయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సైబర్ నేరాలను నిరోధించడం ఎలా అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని, వారిలో నైపుణ్యం పెంపొందించేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:ఎస్ఐ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు ఈ సైబర్ నేరాల గురించి వివరించాలని పుల్లలచెరువు ఎస్సై యల్.సంపత్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులకు మహిళల భద్రత రక్షణ, సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు అంశాలపై ఎస్సై సంపత్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాలపై, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థినిలకు సూచించారు. మహిళల భద్రత రక్షణకు డయల్ 100, సైబర్ నేరాలు టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. పాఠశాల స్థలంలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ఎస్ఓ లిల్లీ ప్రకాశ్ వాణి, ఉపాధ్యాయ బృందం, మహిళా పోలీసు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

### టీవీఎస్ మోపెడ్ ను ఢీకొన్న బోలోరో వాహనం.

### రెండు ముస్లిం కుటుంబాల్లో విషాదం



అద్దంకి మేజర్‌న్యూస్: టీవీఎస్ మోపెడ్ ను బొలోరో వాహనం ఢీ కొన్న సంఘటనలో ఇద్దరు దుర్మరణం చెందారు. ఈ సంఘటన నామ్ రహదారిపై చిన్నకొత్తపల్లి శివారు శ్రీనివాసనగర్ వద్ద గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ సిహెచ్ ప్రవీణ అందించిన సమాచారం మేరకు బల్లికురవ మండలం కొప్పెరపాడుకు చెందిన షేక్ ఖాసిం సైదా(52),కొమ్మినేనివారిపాలెంలో నివాసముంటున్న షేక్ మీరావలి(55) ప్రాణ స్నేహితులు ఇద్దరూ కలిసి టీవీఎస్ మోపెడ్ పై కొప్పెరపాడు నుంచి అద్దంకి వైపు వస్తున్నారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రం జియోలా జికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన బోలోరో వాహనం పల్నాడు జిల్లా నరసరావుపేట నుంచి ప్రకాశం జిల్లా పొదిలికి వెళుతుంది. చిన్నకొత్తపల్లి శివారు శ్రీనివాసనగర్ దాటిన తరువాత ముందు వెళుతున్న టీవీఎస్. మోపెడ్ ను బోలోరో వాహనం ఢీకొట్టింది. అంతటితో ఆగక 200 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లింది. దానిపై ప్రయాణిస్తున్న ఇద్దరిని దారి మధ్యలో వదిలేసిన బోలోరో.. మోపెడ్‌ను మాత్రంఈడ్చుకెళ్లింది. షేడ్నెట్ వద్ద కూలీలు దీన్ని గుర్తించి బోలోరోను అడ్డుకున్నారు. అప్పటికే తీవ్రంగా గాయపడిన ఇద్దరి రక్తగాయాలతో రోడ్డుపై కొట్టుమిట్టాడారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా అప్పటికే మీరావలి మృతిచెందాడు. దాదాపు 35 నిముషాల తరువాత సంఘటనా స్థలానికి చేరుకున్న 108 వాహనంలో ఎక్కించేందుకు ప్రయత్నించగా ఖాసిం సైదా కూడా కన్నుమూసినట్లు అక్కడకు చేరుకున్న108 సిబ్బంది వెల్లడించారు. ప్రైవేటు వాహనంలో రెండు మృతదేహాలను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఖాసిం సైదా భార్య హుస్సేనీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు.

## వ్యాపార రంగంలో మహిళలు రాణించాలి

### - మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ళ రవికుమార్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: వ్యాపార రంగంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్ పేర్కొన్నారు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన లిమెప్మా బజార్‌లి ను తొలుత మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ప్రారంభించారు. అనంతరం మెప్మా సిబ్బందితో కలిసి పర్యవేక్షణ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు వారి జీవన ప్రమాణాలు పెంపొందించుటకు కొరకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందించి, వ్యాపార రంగంలో రాణించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు సక్రమంగా వినియోగించుకుని వారు స్వశక్తితో ముందుకు సాగాలన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు వారిచే సొంతంగా తయారు చేసిన ఉత్పత్తులతో పాటు ఇల్ల వద్ద అమ్మకాలు చేసే వస్తువులను ప్రతి నెల మెప్మా బజార్‌లు ఏర్పాటు చేసి వారి వస్తువులు తక్కువధరకు నాణ్యమైన వస్తువులను అందిస్తారన్నారు. బయట మార్కెట్ రేటుకంటే తక్కువ ధరకే లభిస్తాయన్నారు. ఈ మెప్మాబజార్‌లో ముఖ్యంగా 1.వస్త్ర, 2.కథ, 3.అభరన్, మరియు 4. అహా వంటి కేటగిరీ ఉత్పత్తులు లభిస్తాయన్నారు. అనంతరం మహిళల ఉత్పత్తులు పరిశీలించి కొనుగోలు చేసారు. మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య మెప్మా బజార్ ను సందర్శించి వారి ఉత్పత్తుల అమ్మకాల గురించి తెలుసుకొని స్వయంగా ఫినాయిల్ కొనుగోలు చేసారు. మహిళలు స్వశక్తితో ముందుకు ఎదిగేందుకు మున్సిపల్ పరిధిలో వారికి పర్మినెంట్ గా వ్యాపార కూడలి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కె. రఘు, టెక్నికల్ ఎక్సపర్ట్, ఎన్.జయకుమార్, డి.సంతోష్, డి ఆర్ పి జగదీష్ , సిఒ పి. రాజేశ్వరి, డి. ఇ.ఓ ఆలూరి చిరంజీవి. పట్టణ అధ్యక్షురాలు అంజమ్మ, టిఎల్ఎఫ్ ఆర్ పి అఖిల, పట్టణంలోని ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లుకు మేరుగ నివాళి

మద్దిపాడు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డవరం గ్రామ ఎం.పీ.టీ.సీ మేరగ పద్మ మామ వెంకటేశ్వర్లు కర్మంత్రానికి వెళ్లి వెంకటేశ్వర్లుకు వైయస్సార్సీపి పార్టీ మాజీ మంత్రి మెరుగు నాగార్జు నివాళులర్పించారు. ఆయన వెంట కార్యక్రమంలో నివాళులర్పించిన వారు ఎంపీపీ వాకా అరుణా కోటిరెడ్డి మండల వైయస్సార్సీపి పార్టీ కన్వీనర్ మండవ అప్పారావు, సంతనూతలపాడు మండలపార్టీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, గుండ్లాపల్లి ఎంపీటీసీ సభ్యురాలు పల్లకి పద్మ కుమారి వైఎస్ఆర్పీపి నాయకులు నారా సుబ్బారెడ్డి, పెగుడ్ల పోతుల రవి, బొమ్మల రామాంజనేయులు, రవి, రజిని, జయమ్మ, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.





# ఒంగోలులో డివైడర్లకు కొత్త అందాలు

## నగరంలో శరవేగంగా సుందరీకరణ పనులు

## ప్రధాన డివైడర్లకు ఆకర్షణీయమైన రంగులు





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరం కొత్త అందాలు సంతరించుకుంటోంది. గత ప్రభుత్వంలో సుందరీకరణకు నోచుకోని నగరం నేడు సరికొత్త అందాలతో సుందరంగా ముస్తాబవుతోంది. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల జనార్థన్ హయాంలో నగరంలో సుందరీకరణ పనులు ప్రారంభమ య్యాయి. ప్రస్తుత ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్ మరోసారి నగరంలో సుందరీకరణ నేపథ్యంలో ప్రధాన రహదారుల్లోని డివైడర్లు కొత్త అందాన్ని సంతరించుకుంటున్నాయి. నగరపాలకసంస్థ సారథ్యంలో నగర సుందరీకణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. నెల్లూరు బస్టాండ్ నుంచి సంఘమిత్ర బైపాస్ మధ్య రోడ్డులోని డివైడర్లకు ఆకర్షణీయమైన రంగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. రోడ్డు వెంట ప్రయాణించే వాహనదారులను బాటసారులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి.

# ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలతో మంత్రి గొట్టిపాటి చర్చలు

సూర్యప్రతినిధి, ఒంగోలు



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంప్ ఆఫీస్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు గురువారం సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించి, జిల్లాలోని దామచర్ల సత్య, నూకసాని బాలాజీ, పిల్లి మాణిక్యాల రావు, లంక దినకర్లకు రాష్ట్రస్థాయి వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లుగా నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఛైర్మన్‌లుగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో వెలుగొండ ప్రాజెక్టును ఈనెల 29న సందర్శించి పురోగతి పనులపై చర్చించేలా నిర్ణయించారు. అదేవిధంగా గుండ్లకమ్మ, ఇతర నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చలతో పాటు సాగునీటి సంఘాలు, సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహణపై చర్చించారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరు ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ, మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రతినిధి బెజవాడ సురేష్ రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు పాల్గొన్నారు.

## నేటి నుంచి 21వ పశుగణన ప్రారంభం



బాపట్ల, మేజర్‌న్యూస్: పశుగణన బాపట్ల జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పశు గణనకు సంబంధించిన గోడపత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను జిల్లా సంయుక్త కలెక్టర్ గురువారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. దేశమంతా 21వ పశుగణన అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని జిల్లా తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. జిల్లాలో 4.80 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశు గణన చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి వేణుగోపాల్, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వి శ్రీనివాసరావు,పశు సంవర్ధకశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మృత దేహం వెలికితీత



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన షేక్ రఫీ మృత దేహాన్ని గురువారం వెలికి తీశారు. వినుకొండ పట్టానికి చెందిన షేక్ రఫీ అనే వ్యక్తి 14 సంవత్సరాల క్రితం దర్శి పట్టానికి చెందిన షేక్ సాదియాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు సంతానం. భార్య సాదియా భర్తకు తెలియకుండా చీటీ పాటలు నిర్వహించేది. ఈ క్రమంలో దర్శికి చెందిన షేక్ బాజీ అనే వ్యక్తి నాలుగు చీటీ పాటలు వేసి డబ్బులు చెల్లించలేదు. ఈ విషయం భర్తకు తెలిసి గత కొంతకాలం నుండి భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతుంది. షేక్ రఫీ తన భార్యకి వీడియో కాల్ చేసి సాగర్ కాలువలు దూకుతున్నాను అని చెప్పి చెప్పులు, సెల్‌ఫోను గట్టుపై పెట్టి సాగర్ కాలంలోకి దూకాడు. అతని కోసం బుధవారం సాయంత్రం వరకు వెతగా కనిపిం చలేదు. పొదిలి రోడ్డులోని కరెంటు ఆఫీస్ సమీపంలో సాగర్ కాలువలో రఫీ మృత దేహం ఉండగా వెలికి తీశారు. సంఘటన స్థలాని దర్శి ఎస్ఐ మురళీ పరిశీలించి, మృతుని బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 28న మహిళ ప్రాంగణంలో జాబ్ మేళా

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 28వ తేదీన సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక వద్ద గల మహిళా ప్రాంగణంలో మూడు కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జె.రవితేజ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ఎయిర్ టెల్ ఎక్స్ ట్రీమ్ ఫైబర్ రిలయన్స్, ట్రెండ్స్, బ్రహ్మ సాయి ఎడ్యుకేషన్ సొసైటీ కంపెనీలు పాల్గొన్నట్టు జిల్లా అధికారి రవితేజ యాదవ్ వెల్లడించారు. జిల్లాలో 19 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్య గల యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ షేక్ బాషా, మొబైల్ నెంబర్ 9963005209ను సంప్రదించాలని కోరారు.

## 26 నుండి స్వాములకు సద్ది



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల, పరిసర గ్రామాల మాల ధారణ స్వాములకు, మార్టూరు గ్రామం లోని బలరాం కాలనీ, పడమట బజారులో ఉన్న శ్రీ రుక్మాబాయి సమేత పాండురంగ శ్రీ ప్రసన్నాం జనేయ స్వామి దేవస్థానము నందు ఈనెల 26వ తేదీ నుండి డిసెంబర్ 6 తేదీ వరకు మాల ధారణ ధరించిన అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు, శివ స్వాములకు, వివిధ మాల ధరించిన స్వాములకు శ్రీ చందు పూర్ణచంద్రరావు, దాతల సహకారముతో మధ్యాహ్నం 12 గంటల నుండి ప్రతిరోజు సద్ది కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ సకల ఆంజనేయులు, అయ్యప్ప సేవా సమితి వారు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మంచి నీటి సౌకర్యం కల్పించాలి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు చవటపాలెం ఎస్సీ కాలనీ (మాదిగపల్లి) మంచి నీటి సౌకర్యం కల్పించాలని దళిత సంఘాల డిమాండ్ చేశారు. గత నెల పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఆ గ్రామ దళితులకు మంచినీటి సౌకర్యం లేక దాదాపు దర్శి వచ్చి మంచినీళ్లు తెచ్చుకున్న పరిస్థితి ఉందని ఆ గ్రామ దళితులు దర్శి నియోజకవర్గ కమిటీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చైతన్య ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్యను పరిశీలించి సుమారు 5 లక్షల రూపాయలు అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహానాడు జిల్లా అధ్యక్షుడు గట్టుపల్లి ప్రసాద్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ కావూరి నాగమణి, రావూరి పౌలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేద్దాం



కనిగిరి, మేజర్‌న్యూస్: పాన్ ఇండియా రెస్క్యూ, రిహాబిలిటేషన్ కార్యక్రమంలో భాగంగా కనిగిరి పట్టణంలో గురువారం కార్మికశాఖ, రెవిన్యూ, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాన్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. మైనర్లను పనిలో ఉంచుకోవడం నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బరాయుడు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పరిశ్రమలలో, మోటర్ మెకానిక్ షాపులు,షెడ్స్,వివిధ దుకాణాల వద్దకు వెళ్లి 14 సంవత్సరముల లోపు బాలురు పనిచేయుట నేరమని సూచించారు.బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని మరల బడిలో చేర్పించి వారికి పునరావాసం కల్పించే ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు భాగ స్వాములు కావాలని కోరారు.ఎవరైనా బాల కార్మికు లను గుర్తించి 122 కు ఫోన్ ద్వారా సమాచారం అందించిన యెడల బాల కార్మికులకు ప్రభుత్వం ద్వారా పునరావాసం కల్పించి మంచి భవిష్యత్తుకు పునాదులు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూసిబ్బంది, పోలీస్ సిబ్బంది, కార్మిక శాఖ సిబ్బంది, సార్డ్ సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్ సలో మి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో తప్పుల సవరణలకు గ్రామసభలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నిర్వహించిన భూముల రీసర్వే వివరాలను ప్రజలకు తెలియజేయడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల ఉపతహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని అరివేముల రెవెన్యూలో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా రీసర్వే వివరాలను ప్రజలకు వివరించారు. అనంతరం డిటి మాట్లాడుతూ భూముల రీసర్వేకు సంబంధించి తప్పుల సవరణలకు విస్తీర్ణంలో నమోదు హద్దులు గుర్తించడంలో ఏదైనా పొరపాట్లు జరిగితే సర్దుబాటు చేయవచ్చని అదే విధంగా భూములు ఇతరుల పేరుమీద నమోదు అయినా అభ్యంతరం తెలిపితే సరిచేస్తామని అంతేకాకుండా భూసమస్యల పరిష్కారానికి గ్రామసభలు ఉపయోగపడుతున్నట్లు రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో డిటి వెంకటేశ్వర్లు, వీఆర్వో, సర్వేయర్ గురుప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన



మార్టూరు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కొరకు క్షేత్రస్థాయిలోని రెవెన్యూ సిబ్బంది విస్తృత స్థాయిలో ప్రజలు ఈ వ్యాధికి గురి కాకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని మార్టూరు తాసిల్దార్ టి.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన నియంత్రణ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మార్టూరు గ్రామపంచాయతీలో జరిగిన గ్రామ సభలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన కొరకు చేపట్టిన మీకు తెలుసా? ఐఇసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగానే మార్టూరు ఔట్ రీచ్ వర్కర్స్ కె.దుర్గా, రూతు ఆధ్వర్యంలో గ్రామ సభకు వచ్చిన ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తాసిల్దార్ ప్రశాంతి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని అనేకమంది మాదక ద్రవ్యాలకు బానిసలు అయి ఆ మత్తులో విచ్చలవిడి శృంగారంలో పాల్గొనడం ద్వారా ఈ వ్యాధి సోకుతుందని వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ వైద్య సేవలు గురించి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు షేక్ ఫారుక్, మండల విలేజ్ రెవెన్యూ అధికారులు హెల్ప్ పిఈలు సల్మా, ప్రమీల, మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సైడ్ కాలువల్లోని పూడికను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: సైడ్ కాలువల్లో నిత్యం పూడిక తీస్తూ మురుకు నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. .గురువారం పట్టణంలోని పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ కార్మికులు డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా కాలువల్లో పేరుకుపోయిన పూడును తీసి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వారులల్లోని కాలువల్లో ఈ పనులు చేపట్టి ఎక్కడ డ్రైనేజీ నీరు కానీ, వర్షపు నీరు కాని నిలవకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ అక్రమ రవాణాకు పాల్పడితే పీడి యాక్టులు



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని సక్రమంగా ప్రజలకు అందించాలని అక్రమ రవాణాకు పాల్పడితే పీడీ యాక్ట్ తప్పవని సివిల్ సప్లై అధికారి అన్నారు. గురువారం పట్టణంలోనే స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో తహశీల్దారు గోపి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెలలో కార్డుదారులకు బియ్యం, పంచదార, కందిపప్పు సరఫరా అవుతాయని, కార్డుదారులు అందరికీ మూడు సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ప్రజా పంపిణీ సరుకుల పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని లబ్ధిదారులు అందరకు సరుకులు అందచేయాలి అన్నారు. ఈ నేపథ్యంలో డీలర్లు ఎక్కడయినా ఇల్లీగల్ ట్రాన్స్పోర్టేషన్ చేసినట్లయితే సంబంధిత వారిపై పీడీ యాక్ట్ కేసులు పెడతామని హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో పలువురు అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## చెక్ డ్యాం వద్ద మొసలి ఆచూకీ లభించలేదు



మార్టూరు, మేజర్‌న్యూస్: రాజుగారిపా లెం వాగ్ చెక్ డ్యామ్ వద్ద బుధవారం మొసలి సంచారం చేస్తున్నట్లు ఆ గ్రామ రైతు సమాచారం మేరకు ఫారెస్ట్ అధికా రులు ప్రజలను అప్రమత్తం చేశారు. దీని లో భాగంగానేపై అధికారుల ఆదేశాల మేరకు గురువారం ఫారెస్ట్ ఫీల్డ్ ఆఫీసర్ కె.రమేష్ గ్రామ ప్రజల సహకారంతో చెక్ డ్యాం వద్ద పరిశీలించగా మొసలి ఆచూ కీ లభించలేదు. అయితే ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, గేదెలు, గొర్రెలు ఆ నీటిలోకి దిగకుండా చూడా లని సూచిం చారు.

## కాలువలోకి దూసుకెళ్లిన లారీ

- తృటిలో తప్పిన పెను ప్రమాదం



చీరాల, మేజర్‌న్యూస్: చేపల లోడుతో ప్రయాణిస్తున్న లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి కాలవలోకి దూసుకెళ్లిన ఘటన చీరాల మండలం జాతీయ రహదారిలోని తోటవారిపాలెం మలుపు వద్ద గురువారం జరిగింది. అందిన వివరాల మేరకు భీమవరం నుండి నెల్లూరుకు చేపల మేతతో వెళ్తున్న లారీ తోటవారి పాలెం జాతీయ రహదారిలో ప్రమాదవశాత్తు ప్రక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్ళింది. అయితే ఆ సమయంలో రోడ్డుపై ఎవరు లేకపోవటంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. చాపల లోడుతో ప్రయాణిస్తున్న లారి ఒక్కసారిగా స్టీరింగ్ కంప్లైంట్ రావడంతో వేగంను అదుపుచేయలేక లారీ కాలువలోకి వెళ్ళిందని లారీ డ్రైవర్ ఇమ్రాన్ అంటున్నారు. అయితే నిత్యం జాతీయ రహదారిపై వాహనాలు ప్రయాణిస్తూ ఉండే నేపథ్యంలో ఎలాంటి ప్రమాదం జరగకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నపట్టపు పాలెం గ్రామానికి చెందిన ప్రళయకావేరి శివ రాజుపాలెం జంక్షన్ వద్ద గురువారం అక్రమంగా మద్యం అమ్ముటకు ప్రయత్నం చేస్తుండగా స్థానిక ఎస్.ఐ కె అంకమ్మ పోలీస్ సిబ్బందితో శివను అదుపులోనికి తీసుకొని అతని వద్ద ఉన్న 54 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓబుల్ రెడ్డి మృతి తీరని లోటు



దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి సీనియర్ నాయకులు సౌరెడ్డి ఓబుల్ రెడ్డి మృతి తీరని లోటు అని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. దర్శి పట్టణంలో 14వ వార్డు శివరాజ్ నగర్ నందు నివసిస్తున్న టిడిపి సీనియర్ నాయకులు సౌరెడ్డి ఓబుల్ రెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందగా ఆయన మృతదేహాని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షుడు యాదగిరి వాసు టిడిపి నాయకులు సందర్శించి వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పంటల సస్యరక్షణకు జాగ్రత్తలు పాటించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు పంటపొలాల్లో తెగుళ్ల నివారణకు పంటల సస్యరక్షణకు తగుజాగ్రత్తలు తీసుకుని అధిక దిగుబడి సాధించాలని కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు ఇ.వి.రమణ అన్నారు. బుధవారం మండలంలోని చింతపూడు, పెదరాజుపాలెం సచివాలయంల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని వరి,మినుము,కంది తదితర పంటలను ఏడీఏ, వ్యవసాయ సిబ్బంది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఇ.వి.రమణ, మండల ఉద్యాన అధికారి కుసుమ, వ్యవసాయ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహం, కస్తూర్బా పాఠశాలను ఎంపిడిఓ పరిశీలన



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ళ బాలుర వసతి గృహాన్ని, ముండ్లమూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయను ఎంపీడీవో ఆర్.జనార్ధన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలుర వసతి గ్రామంలో వసతులు ఎలా ఉన్నాయి అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులందరికీ ఆహారం సరఫరా అవుతుందా లేదా అనే విషయాలపై విద్యార్థులతో మాట్లాడారు. వసతి గృహంలోని వంటశాలను, మరుగుదొడ్లును పరిశీలించారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్, ఎంపీడీవో కార్యా లయ సిబ్బంది ఉన్నారు.

## కస్తూరిబా పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో అన్నమ్మ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, మండలంలోని ఎస్సీ, బీసీ హాస్టళ్లను మండల అభివృద్ధి అధికారి ఒంగోలు అన్నమ్మ గురువారం సందర్శించి భోజనం వంటశాల పరిశీలించి హాస్టల్లో సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్టలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని రుచిక రమైన వంటలు వండి విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వాల ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 దేవి రెడ్డి రామిరెడ్డి కొండమ్మ, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## పేస్‌లో పవర్ ఎలక్ట్రానిక్స్ ఇన్ ఇండస్ట్రియల్ అప్లికేషన్స్‌పై గెస్ట్ లెక్చర్



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజిలో ట్రిపుల్ ఈ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పవర్ ఎలక్ట్రానిక్స్ ఇన్ ఇండస్ట్రియల్ అప్లికే షన్స్‌పై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పేస్ కాలేజి పూర్వపు విద్యార్థి కుమ్మరి గోపికృష్ణ, డేటా ఇంజ నీర్, అనలిస్ట్ ఎవర్‌నాథ్ హెల్త్ సర్వీసెస్, హైదరాబాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ ఎలక్ట్రానిక్స్ ఆవశ్యకతను, పవర్ ఎలక్ట్రానిక్స్ ఉప యోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజి సెక్రటరీ, కరస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్, కాలే జి ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, ట్రిపుల్ ఈ విభాగాధిపతి బి.నాగరాజు, కోఆర్డినేటర్ మల్లిఖార్జున, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# హాస్టళ్లను సందర్శించిన ఎంపీడీఓ మస్తాన్ వలి





కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ప్రభుత్వ హాస్టళ్లను మరియు సచివాలయాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో మస్తాన్ వలి, ఈఓఆర్డి బ్రహ్మయ్యలు గురువారం సుడిగాలి పర్యటన చేసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో నాలుగు ప్రభుత్వ హాస్టళ్ళు ఒక కేజీబీవీ ఉండగా వాటిలో రెండు బీసీ బాయ్స్, ఒకటి బీసీ గర్ల్స్, ఒక ఎస్సి హాస్టల్ ఉన్నాయని, అయితే అన్ని భవనాలు కూడా అద్దె భవనాలలోనే హాస్టళ్ల నిర్వహణ జరుగుతుందని, వీటిలో అల్లినగరం బీసీ హాస్టల్ భవనం అధ్వాన్న పరిస్థితిలో ఉందని, రాబోయే రోజుల్లో ఏదైనా విపత్కరమైన పరిస్థితి ఎదురైతే ఇబ్బందికరంగా ఉంటుందని వెంటనే సదరు హాస్టల్ వివరాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూస్తామని వారు తెలియజేశారు. అద్దె భవనాల్లో హాస్టళ్ళు నిర్వహిస్తున్నందున చిన్నచిన్న మౌలిక వసతుల సమస్య ఉందని, ఈ విషయాన్ని కూడా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీటితోపాటు జిల్లా కలెక్టర్ ఆదేశించిన హాస్టళ్ల పరిశీలనలో నిర్దేశించిన అంశాలను కూడా పంపించనున్నట్లు ఆయన తెలియజేశారు. అలాగే కేజీబీవీ పాఠశాలలో మెయిన్ రోడ్డు నుంచి పాఠశాల వద్దకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లయితే బాగుంటుందని సిబ్బంది, విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం రాజుపాలెం, ఎడమ కళ్ళు గ్రామ సచివాలయాలను తనిఖీ చేసి అక్కడ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. విధిగా సమయపాలన పాటిస్తూ, బాధ్యతగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం ఏదైతే ఏర్పాటు చేసిన సంక్షేమాలను, అంశాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో నిబద్ధతగా పనిచేయాలని సూచించడం జరిగింది. రికార్డులను సక్రమంగా నిర్వహించుకుని, పై అధికారులు ఆదేశించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు పంపిస్తూ సచివాలయ స్థాయిలో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకోవాలని, ఇబ్బందికరమైన సమస్యలను మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని కూడా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టళ్ల వెల్ఫేర్ అధికారులు రామచంద్రారెడ్డి, హరిబాబు, మేరీ, కేజీబీవీ ఎస్ఓ రోజ్ సులోచన, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో మేటీ-సూరేపల్లి విద్యార్థిని



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: హిందూపురంలో రాష్ట్ర స్థాయిలో స్టేట్ గేమ్ ఫెడరేషన్ అసోసియేషన్ వారు నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించినదని,ఆ జట్టులో భట్టిప్రోలు మండలం సూరేపల్లి విపి అండ్ జి ఎస్ ఎం ఉన్నత పాఠశాల విద్యార్థిని బొర్రా గీతికశ్రీ ఆడి కీలకపాత్ర పోషించినదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాస శర్మ గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉమ్మడి గుంటూరు బాలుర జట్టు పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినదన్నారు.ఈ రెండు జట్లకు సూరేపల్లి పాఠశాల పి.యి.టి.గల్లా వెంకట శివ నాగేశ్వర రావు కోచ్ గా వ్యవరించారన్నారు.ఈ సందర్భంగా పాఠశాల పాలక వర్గ అధ్యక్షులు యేపూరి చలమయ్య,కార్యదర్శి రావు వెంకట కృష్ణారావు,విద్యార్థిని బొర్రా గీతిక ను,పియిటి గల్లా వెంకట శివ నాగేశ్వర రావును, ప్రధానోపాధ్యాయులు,తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం




దొనకొండ, మేజర్‌న్యూస్: అభివృధి సంక్షేమమే ద్వేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని దొనకొండ మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరావు అన్నారు. దొనకొండ పంచాయతీలోని గుట్టమిదపల్లి వి.వి.పురంలో పలు అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళ వైకాపా పాలనలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనకు వెళ్ళిందన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం అవుతుంది అన్నారు ప్రతి గ్రామాన్ని అభివృధి పదంలో నడిపి ప్రగతి సాదించటమే కూటమి ప్రభుత్వం ద్వేయంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ విజయకుమార్, ఉపాధి హామీ ఏపిఎం దేవయ్య, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థుల కోసం జంపింగ్ వాల్ బహూకరణ



పంగులూరు, మేజర్‌న్యూస్: భవిత విద్యా వనరుల కేంద్రం లోని దివ్యాంగ విద్యార్థుల కోసం జంపింగ్ వాల్ ను అందజేయడం అభినందనీయమని పంగులూరు ఎంఈఓ 2 జి వీరాంజనేయులు అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని ఎంపీపీ స్కూల్ నందు భవిత విద్యా వనరుల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు శారీరక వ్యాయామం కోసం అవసరమైన 15 వేలు విలువ గల జంపింగ్ వాల్ ను సాఫ్ట్వేర్ ఇంజనీర్ దేవరపల్లి శ్రీధర్ బాబు ,దేవరపల్లి భాను ప్రియదర్శినిలు బహుకరించారు. ముగ్గురు దివ్యాంగ పిల్లలు ఉన్న టి శ్రీను రాజలక్ష్మి కుటుంబానికి నెలకు సరిపడే సరుకులు బియ్యం కందిపప్పు నూనె వస్తువులు ఎంఈఓ వీరాంజనేయులు ద్వారా వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వీరాంజనేయులు మాట్లాడుతూ భవిత కేంద్రానికి దాతలు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ద్వారా సమాజంలో ఉన్నతంగా ఎదగాలని అభిలాషించారు. భవిత కేంద్రం రికార్డులను పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు బి లలిత కుమారి, మాధవి, జడ్పీహెచ్ఎస్ స్పెషల్ టీచర్ భాస్కరమూర్తి, ఫిజియోథెరపీ డాక్టర్ ఎం ఇందిరా ప్రియదర్శిని, ఐయి డి ఉపాధ్యాయులు పి యోహాను, అరుణ, కల్పన, అంగనవాడి టీచర్ సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## దరివాద పొలాలను పరిశీలించిన ఆర్డీవో అఖిల



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని దరివాద పొలాలను ఆర్డీవో అఖిల పరిశీ లించారు. పొలాలకు నీరు వచ్చే పంట కాలవ అడ్డుకట్లను ఆర్డీవో సమక్షంలో తొలగించారు. గత మూడు నెలల క్రితం కాలువ హద్దులు తమ పొలాల పరిధిలో ఉన్నాయని కొండారెడ్డి అనీల్ కుమార్ అనే వ్యక్తి కింద పొలాలకు నీళ్లు రాకుండా కాలువకు అడ్డుకట్ట వేశారు. ఈ క్రమంలో కాలువ కింద సాగు చేస్తు న్న 1500 ఎకరాలకు చెందిన రైతులు ఉన్నతాధికారులను ఆశ్రయించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆర్‌డిఓ అఖిల పొలాలను పరిశీలించి పంట కాలువకు ఉన్న అడ్డు కట్టలను తొలగించారు. తమ భూమిక సంబంధించిన పూర్తి రికార్డులను కార్యా లయానికి తీసుకురావాలని రైతుకు ఆర్డీవో సూచించారు. తాసిల్దార్ గోపికృ ష్ణ, రెవిన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.

## దోమల వ్యాప్తి చెందకుండా ఫాగింగ్



తాళ్లూరు, మేజర్‌న్యూస్: దోమల ఉధృతితో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతుండటంతో ఎంపీడీవో కె.సుందర రామయ్య, పంచాయతీ కార్యదర్శి అజయ్ కీర్తి ఆధ్వర్యంలో తూర్పు గంగవరం గ్రామంలో ఫాగింగ్ చేపట్టారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో మురుగు కాలువల్లో దోమలు వ్యాప్తి చెందుతూ సీజనల్ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి. పంచాయతీ పరిధిలోని అన్నివీధుల్లో దోమల నివారణ మందు ఫాగింగ్ చేపట్టారు.

## రీ సర్వే లో సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు: తాసిల్దార్




పంగులూరు, మేజర్‌న్యూస్: రీ సర్వే వలన ఏర్పడిన భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ పి సింగారావు తెలిపారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో గురువారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో 38 అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ పి. సింగారావు తెలిపారు. ఈ 36 అర్జీలలో కొంతమందిని జాయింట్ చేసి పుస్తకాలు ఇచ్చారని, వారిని విడగొట్టి ఎవరికి వారిని విడదీసి ఆన్లైన్ చేయాలని నాలుగు అర్జీలు, భూమి విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉన్నాయని 24 అర్జీలు, పేర్లు లో మార్పు పడ్డాయని, వాటి ని మార్చాలని ఆరు అర్జీలు, పేర్లు తప్పు పడ్డాయని రెండు అర్జీలు వచ్చాయని తాసిల్దార్ సింగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎనిక పాటి కళ్యాణి, మండల సర్వే యర్ సురేష్, నాయకులు శ్రీనివాసరావు, పూనాటి రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.




# స్వర్ణాంధ్ర-2047 నాటికి ఆర్థిక వృద్ధి రేటు పెంపునకు చర్యలు తీసుకోవాలి

### మండల, జిల్లాల విజన్ ప్లానింగ్ పక్కాగా అమలు జరిగేలా కృషి చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర - 2047 నాటికి ఆర్థిక వృద్ధి రేటు పెంచేలా మండల, జిల్లాల విజన్ ప్లానింగ్ పక్కాగా అమలు జరిగేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్- 2047 ప్రణాళిక అమలుపై గురువారం అమరావతి సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరాబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ, మండల, జిల్లా విజన్ ప్లానింగ్ లో పొందపర్చబడిన విధంగా ప్రతి జిల్లాలోని కీలక రంగాలపైన దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికను అమలుకు కృషిచేయాలన్నారు. విజన్ ఆంధ్ర 2047లో భాగంగా ఫైనల్ డ్రాఫ్ట్ డాక్యుమెంట్‌ను ఈ నెల 26వ తేదీన రూపొందించబడుతుందని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధించడానికి లక్ష్యాలను నిర్దేశించుకుని రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, తలసరి ఆదాయం పెరిగేలా జిల్లా విజన్ ప్లానింగ్ అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ వర్చువల్ సమావేశంలో ఒంగోలు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వేంకటేశ్వర రావు, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సురేష్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖాధికారి తదితరులు పాల్గొన్నారు.

## 21 వ అఖిల భారత పశుగణన గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్



బాపట్ల మేజర్ న్యూస్: పశు గణన కార్యక్రమం బాపట్ల జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పశు గణనకు సంబంధించిన గోడపత్రాలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను జిల్లా సంయుక్త కలెక్టర్ గురువారం తన చాంబర్లో ఆవిష్కరించారు.భారత దేశమంతా 21వ పశు గణన అక్టోబర్ 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 తేదీ వరకు జరుగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు. జిల్లాలో 4.80 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామన్నారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశు గణన చేపట్టేందుకు అధికారులు సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పశు గణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు ఉంచుతారని తెలిపారు. ఈ పశు గణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలతోపాటు వివిధ రకాల కోళ్ళు పక్షులతో సహా 16 రకాల్ పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు.

ఈ గణన ప్రక్రియ పశు సంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి తోడ్పడేలా కార్యక్రమాల రూపకల్పనకు ఉపకరిసస్తుందన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి వేణుగోపాల్, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వి శ్రీనివాసరావు,పశు సంవర్ధకశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేలటూరులో రీ సర్వే గ్రామసభ

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో రి సర్వే లోపాలను సరిదిద్దుటకు గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల తహసిల్దార్ సుజన్ కుమార్ ఈ సర్వేలో లోపాలకు వినతి పత్రాలు ఇవ్వమని అడిగారు. 40 మంది రి సర్వే బాధితులు తాసిల్దార్ గారికి అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, విఆర్ఓ శేషారావు, సర్వేర్ సాయిలతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యా ప్రమాణాలపై అవగాహన సదస్సు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని భాగ్యనగర్‌లోని నారాయణ ఒలంపియాడ్ స్కూలులో సమాజంలో నేటి తరం విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన మార్పులతో కూడిన విద్యా ప్రమాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమా మాట్లాడుతూ భావి భారత నిర్మాణంలో విద్యార్థుల అభ్యున్నతికి నారాయణ విద్యాసంస్థలు రూపొందించిన విద్యా ప్రమాణాల ఆవశ్యకతను గురించి తెలియజేశారు. నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నేటి తరం విద్యార్థుల అభివృద్ధికి నారాయణ విద్యా ప్రమాణాలు మాత్రమే దోహదపడగలవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నారాయణ విద్యాసంస్థలలోని ఉత్తమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను సత్కరించారు. వివిధ శాఖాధిపతులు రాజేష్, దివ్య, ప్రమీల, ఏజీఎం పెద్దిరెడ్డి, వేదవతి, శ్రీనివాస్, ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ సేవలు అభినందనీయం: డాక్టర్ వరుణ్ గైకి

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లాలోని వివిధ ప్రభుత్వాసుపత్రుల నందు నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించుటకు ఢిల్లీ నుండి కేంద్ర ప్రభుత్వ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వరుణ్ గైకి ఆధ్వర్యంలో కేంద్ర బృందం 23, 24 వ తేదీలలో రెండు రోజులు పాటు బాపట్ల జిల్లాలోని ఏరియా హాస్పిటల్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లను సందర్శించి అక్కడ ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించి వారి దృష్టికి వచ్చిన అంశాలను గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ విజయమ్మతో సమావేశమై వారి దృష్టికి వచ్చిన అంశాలను తెలియజేసి అనేక సలహాలు ఇచ్చారు.అడిషనల్ డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్ల ద్వారా నేషనల్ హెల్త్ మిషన్ సంబంధించిన సేవలు సంతృప్తి వ్యక్తం చేసి వారు గమనించిన అంశాలపై రిపోర్టు ప్రభుత్వానికి అందిస్తామని అన్నారు. డిఐఓ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రోగ్రాం ఆఫీసర్స్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గుండ్లాపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా బాల త్రిపురసుందరీ దేవి సమేత శ్రీ సోమేశ్వరస్వామి వారి సన్నిదిలో అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, భవాని స్వాములకు,వెంకటేశ్వర స్వాములకు,ఆంజనేయ స్వాముల కు ఇంకా సర్వ స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమం 41 రోజులు నిర్వహించనున్నట్లు గురు స్వామి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన ఆయా స్వాములు సంతర్పణలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమం గ్రామ పెద్దలు, అయ్యప్ప స్వామి భక్తి బృందం సహకారంతో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గుండ్లాపల్లి గురు స్వాములు, అడ్డాల రవిబాబు, గురుస్వామి 30వ పడి యేమిరెడ్డి విజయభాస్కర రెడ్డి, మాలాధారణ చేసిన గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి వ్యాస రచన పోటీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాలోని ఎ.ఆర్, స్వాట్ టీం, స్పెషల్ పార్టీ సిబ్బంది పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి 'ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశాలపై వ్యాసరచన నిర్వహించారు. మంచి ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయనున్నారు. పోటీలను ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్‌లు పర్యవేక్షించారు. ఈ కార్యక్ర మంలో ఆర్‌ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, ఎఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

## రీ సర్వేలో ప్రతి సమస్య పరిష్కరించాలి : ఎమ్మార్వో



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోట తిప్పల గ్రామంలో రీసర్వే గురువారం తాసిల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే వలన కలిగిన ఇబ్బందులను తెలుసుకొని వారి నుండి అర్జీలు స్వీకరించారు. గ్రామంలో మొత్తం అర్జీలు 139, పట్టాదారు పేరు నమోదు కొరకు 26, జాయింట్ ఎల్‌పిఎంలు 26, విస్తీర్ణములు తేడా 18, పేరు తప్పుగా నమోదు అయినందున అర్జీ 1 హద్దులు సవరణ కొరకు 68 అర్జీలు స్వీకరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కొంగలవటి కిషోర్ కుమార్ రెడ్డి, మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ సర్వేయర్లు డి. లక్ష్మీ నారాయణ, వై. శ్రీనివాసరెడ్డి, బి.బాలకృష్ణయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు నాగార్జున గురుస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.